
కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండా కూడా కాపాడుకోండి!
ఎందుకంటే: ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును.
కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోట దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని, దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియని యంతటా శాస్త్ర పరిశోధనం ఫలితముగా నిరూపించబడినది!
ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమం తప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చురుకైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లిపోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది!
పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోము కొనుటకు యిష్టపడతారు. ఎందుకంటే దాని పేరు ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!
COLGATE DENTAL CREAM
COLGATE DENTAL CREAM
కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
✔ నోటి దుర్వాసనను పోగొట్టును
✔ దంతక్షయమును నిరోధించును
✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును
COLGATE TOOTH POWDER
మీకు పౌడరు కావాలంటే, ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు ...ఒక దబ్బా నెంబరు వస్తుంది!
నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు
ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్ నే ఎక్కువ మంది వాడుతున్నారు

## సీరియల్


(క్రిందటి సంచిక తరువాయి)

# శాంతినికేతన్

కోడూరి కౌసల్యాదేవి

"పెద్దన్నయ్యా!" అంటూ శాంతి వచ్చి శ్రీహరిని చుట్టేసింది. ఒళ్ళు తెలియని కోపంతో, "ఛీ, ఛండాలుడా! నువ్వు మాలో ఒకడుగా ఎలా పుట్టావ్? దేవుడిలాంటి అన్నయ్యను కొట్టిన నీ చెయ్యి ఏమైపోతుంది?" అని తుపుక్కున ఉమ్మేసింది చిన్నన్నవైపు చూస్తూ.

"నాకు ఒకడే కొడుకు. ఇవ్వాళ వీడి అంతం చూసెయ్యాలి!" ఎక్కడ వచ్చిందో బలరామయ్యకు అంత బలం! ఆ ఆవేశంతో చేతికర్ర ఎత్తి చిన్నకొడుకుమీదకు వెళ్ళపోతూంటే,



పాడులోకం....

ఏమో ఈ రోజు వాకిలికూడా వేసి ఉంది.... తోశాను.... నవ్వుతూ ఎదురొచ్చే రాధ సాక్షాత్కరించలేదు. మెల్లిగా వెళ్లి వాలుకుర్చీలో వాలిపోయాను. అదే సంఘటన మరపురాక కోత పెడుతున్నది మనస్సును.

కాఫీ అందుకుంటూ చూశాను.

"అదేమిటి రాధా! అలావున్నావు?"

ముభావంగా ఉన్నది. ముచ్చటగా మందహాసం చేసే మోము చిన్నబోయింది.

"ఏమయింది?" కాఫీ చప్పరిస్తూ అడిగాను.

సమాధానం లేదు. గిర్రున తిరిగి వెళ్లిపోయింది. వంటింట్లో పీటవేసుకు కూర్చుంటూ "కోపమా?" అన్నాను. అందుకూ జవాబు లేదు.

ఏమైనా పట్టుకువస్తానని మరిచిపోయానా అని ఆలోచించాను... ఏమీలేదు.... ఈరోజు సినిమా కార్యక్రమంకూడా వేసుకోలేదే? అన్నట్టు ఈ గొడవలో పడి మల్లెపూలు తేలేదు. 'అబ్బే! అంత చిన్న విషయానికి కోపమా? రాకూడదే?' అనుకున్నాను.

"రాధా, ఏమైంది? ఇరుగు పొరుగు ఏమైనా అన్నారా?" మళ్లీ అడిగాను.

మూగనోము పట్టింది. నాకు చిరాకేసి "ఏం, రాణీగారు మరీ పోజు పెడుతున్నారు? తమకి కోపంవస్తే లోకం మునిగిపోతుందనుకున్నారా? ఏం మాట్లాడవు? ఎంత చదువుకున్నా ఆడబుద్ధి మానుకున్నావు కాదు" అంటూ కసురుకున్నాను.

"ఆడాళ్లం చెయ్యలేదు. మగరాయుళ్లు వెలగబెట్టే ఘనకార్యాలే వాళ్లని ఏడిపిస్తాయి."

తలపైకెత్తి చూశాను. స్టౌ వెలుగులో రాధ బుగ్గల వెంబడి కన్నీరు ప్రవహిస్తున్నది, చిక్కడపల్లి వీధుల్లో వానవచ్చిన రోజు నదుల్లాగా.

గుండె చివుక్కు మన్నది. లేచి వచ్చేశాను. ఏ విషయం అంతుపడటంలేదు. నేనేం చేశాను? ఎలాటి తప్పూ చెయ్యలేదే? మరెందుకిలా అన్నది?

పోనీ కాస్సేపు ఊరుకుంటే సమాధానపడక పోతుందా అని నడుం వాల్చాను. అరగంటైనా ఉలుకూ పలుకూ లేదు.

"రాధా! ఇలా రా" అని పిలిచాను. అడుగులో అడుగు వేస్తూ వచ్చి నిలుచుంది.

"ఇలా కూచో" అంటూ, కుర్చీ దగ్గరికి లాగాను. కూచున్నతర్వాత "ఏమైంది? నేనేమైనా అన్నానా?" అని అడిగాను. తల అడ్డంగా ఊపింది, కాదన్నట్టు.

"అమ్మా నాన్నలమీద బెంగెట్టుకున్నావా?" ఉరిమి చూచింది. బ్రతుకుజీవుడా అనుకుంటూ "పోనీ, వంట్లో కులాసాగా లేదా?" అన్నాను.

"ఊహూఁ." ఊసూరుమన్నాను.

"మరింక కారణమేమిటి నీ దుఃఖానికి? అదేదో దాచుకోక చెప్పేయ్. తర్వాత తిరిగ్గా కూచుని వాదించుకుందాం. ఏం?"

# రాధా రేవతీయం

బుజ్జగిస్తూ దగ్గరికి వెళ్లి భుజాలమీద చేతులు వేశాను. ఉన్నట్టుండి నా గుండెల్లో తలదూర్చి వెక్కివెక్కి ఏడవటం మొదలు పెట్టింది. నేనెంత ఆపుదామన్నా సాధ్యంకాలేదు.

మరి నాలో సగం, ఏడుస్తూ, ఒక కంట నీరొలుకుతుంటే, రెండోకన్ను ఏడవ కేం చేస్తుంది?

"చూశావా! నీవింత బాధపడుతుంటే నా గుండె తరుక్కుపోతోంది. నేనుకూడా ఏడ్చేస్తున్నాను."

"దొంగ ఏడుపులు" అన్నది ఉన్నట్టుండి.

"సరే! అలాగే అనుకుందాం. ఇక చాలించి అసలు విషయం చెప్పు" అన్నాను.

"అలా అడక్కపోతే, ఆ టేబుల్ మీద ఏముందో చూడరాదూ?" అన్నది.

పట్టువదిలేసి వెళ్లి చూశాను. ఏదో నీలి రంగు కాగితం. తీసి చదివాను.

"డియర్ శ్రీమాన్!

నీవు ఇంత కృతఘ్నుడి వనుకోలేదు. ఇంటికి శ్రీమతి వచ్చింతర్వాత ఇక నా అవసరం లేదనుకున్నావా? నీకోసం చకోరంలా ఎన్నాళ్లని చూడను? మీ యింటికే వద్దామనుకుంటే ఏకాంతానికి భంగం కలుగుతుందేమో అని మానేశాను.

మనం కలిసి ఉండే సమయాల్లో ఎలా మాటాడుకొనే వాళ్లం! మన స్నేహం మూడు పూవులు ఆరు కాయల్లా ఉండాలనుకోలేదూ? నీకిప్పు డవన్నీ జ్ఞాపకం ఉండవు కాబోలు! ఏమైనా చక్కటి భార్యను సంపాదించావు. లోకం విస్మరించావు. సాయంత్రం అయిదవగానే టాంక్‌బండ్‌కో, పబ్లిక్ గార్డెన్సుకో వచ్చేవాడివి, నేరుగా యింటికి వెడుతున్నావు. దూరం



రాధామాధవులు
చిత్రం—బి. సుగుణ (కరీంనగరం)

నుంచైనా ఒక్కసారి చూద్దామన్నా వీలు పడటం లేదు. నీతో కలిసి సినిమా చూసి ఎన్నిరోజు లయింది?

ఇక భరించలేని బాధ! ప్రియమిత్రుడి వనుకుంటే యిదేనా నీ ప్రవర్తన? నీవెక్కడ కలుసుకోమంటే అక్కడికి వచ్చేస్తాను, ఆఫీసుకి సెలవు పెట్టైనా సరే.

ఇట్లు,
నీ
రేవతి."

ఎవరీ రేవతి? ఏమిటీ కథ?

తల తిరుగుతున్నది. గాలికి వదిలేశాను ఉత్తరాన్ని. అది రెపరెపలాడుతూ రాధ దగ్గరికి వెళ్లింది.

"ఇదేనా మీ నిర్వాకం? ఆరోజు ఎన్ని మాటలు మాట్లాడారు? నీవే సర్వస్వమనీ, ఇంకెవర్నీ ఎరుగననీను.... నేను మీకేం అన్యాయం చేశానని యిలా చేస్తున్నారు? ఆ రేవతి పాటి సుందరిని కానా?" ఇంకా రోదిస్తున్నది.

లాభం లేదనుకుని దుస్తులుకూడా మార్చుకుండా బయట పడ్డాను.

పిచ్చివాడులా తిరిగి తిరిగి యిల్లు చేరే సమయానికి ఎనిమిది దాటింది. లుంగీ కట్టుకుని, పక్కమీద వాలాను.

"వడ్డించాను."

"ఆకలిగాలేదు. ఈరోజు తినను."

"నామీద కోపమైతే, అన్నం ఏంచేసింది ?"

"నా కాకలి కాలేదు...అంతే!"

"అయితే నేనూ తినను." కూచుంది.

"రాధా! ఏమిటి నన్నిలా అపార్థం చేసుకుంటున్నావు? నాకేం తెలియదు రాధా! నిజం చెబుతున్నాను."

నేలను గోటితో రాస్తున్నది.

"చూడు, రాధా, నీతో అబద్ధమాడవలసిన అవసర మేముంది? ఆ రేవతెవరో ఏమో అంతా అగమ్యగోచరంగా ఉంది. నన్ను నమ్మవూ?" గడ్డం పట్టుకు బ్రతిమాలుకున్నాను.

పెదాల్ని బిగించి పట్టింది. ఈ తీయటి మాటల్తో నమ్మకం కలిగించటం సాధ్యపడదని తెలుసుకోవటానికి ఎంతోసేపు పట్టలేదు.

ఆరోజు శివరాత్రి....

"హలో బాస్! వై సో ఆర్లీ" అంటూ భుజం తట్టాడు షా.

"ఏం లేదోయ్" అన్నాను.

"ఇంకా నిన్నటి విషయం మననం చేసుకుంటున్నావా? ఇవన్నీ కాజువల్‌గా జరిగిపోతుంటాయి. అంత యిదయితే ఎలా?" అన్నాడు పక్కనే కూర్చుంటూ.

"అబ్బే! అది కాదు షా!"

"అయితే యింకేమిటి?"

"ఏం లేదులే."

ఆరోజంతా అలాగే ఉంది. సాయంత్రం సింగు, వల్లభం, షా, వార్, ప్రసాద్ అందరూ

(తరువాయి 53 వ పేజీలో)

# రాధా రేవతీయం

( 8 వ పేజీ తరువాయి)

చుట్టుముట్టారు, "శ్రీమాన్! నీ మనసులో బాధ చెప్పకపోతే వదలము" అంటూ.

"బాస్! నీకన్నా మేం పెద్దవాళ్లం. కాబట్టి ఎలాంటి సందేహం వద్దు" అంటున్నాడు షా.

ఇంతలో నాథ్ "ఇంకా ఆఫీసులో ఎందుకూ? కాఫీతాగి మాట్లాడుకుందాం, పదండి" అంటూ లాక్కువెళ్లాడు.

చైనీస్ గార్డెన్సులో ఒకమూల కూచున్నాం. ఇక కానీ అన్నట్టు చూస్తున్నారు అయిదుగురూ. "ఇది చదవండి" అంటూ ఇచ్చాను ఉత్తరాన్ని. షా లాక్కున్నాడు. పాపం తెలుగు. భక్తవత్సలాని కిచ్చాడు. అతను చదువుతూ, షాకు యింగ్లీషులో చెబుతున్నాడు. అందరూ ఆశ్చర్యపోతూ విన్నారు. అంతా అయింతర్వాత "ఇది యింటికి వచ్చిం" దన్నాను.

"వచ్చావ్ షా!" అన్నారందరూ.

"నేనేం చెప్పలేను. కానీ మనసు నిలకడలో పెట్టుకో. మీ శ్రీమతి ఈ విషయం మరిచి పోగలిగేట్లు చేస్తే చాలా మంచిది" అన్నాడు వత్సలం పెద్దగా నిట్టూరుస్తూ.

"రేపు శనివారమేగా? మాటినీ తీసికెళ్ళు."

"ఆదివారం గండిపేటకి పిక్నిక్."

"సోమవారం లీవ్‌పెట్టి యింట్లో కూర్చో."

ఇదీ సలహాల పరంపర.

"సరే! పోదాం పదండి....."

ఇల్లు బోసిగా ఉంది. రాధ చీకట్లో ఒకమూల కూర్చొని గోళ్లు గిల్లుకుంటున్నది. మౌనంగా వెళ్లి బూట్లు విప్పి, లైట్ వేశాను. రాధ బుగ్గలమీద యింకా కన్నీటి చారలు.

'భగవంతుడా! ఈ కష్టం తప్పించు బాబూ! రేపు అర్చన చేయిస్తాను' అని మొక్కుకున్నాను.

నాలుగు మెతుకులు కతికి పడుం వాల్చాను. సన్నగా జల్లు ప్రారంభమైంది. ఈ రేవతెవరో జ్ఞాపకం వచ్చినప్పుడెల్లా ఒళ్లు మండుతున్నది. ఆ వ్రాతకూడా గుర్తుపట్టలేకుండా ఉన్నాను.

ఆలోచనల మత్తులో ఉలిక్కిపడి లేచాను. ఏదో మెరుపు. బిగ్గరగా "రాధా!" అని అరిచాను. ఏమో జరిగిందని పరుగెత్తుకు వచ్చింది. నెమ్మదిగా అన్నాను కూచోమని.

"రాధా! ఇన్నాళ్లూ నీకోవిషయం చెప్పకుండా దాచాను. నన్ను క్షమిస్తావా?"

ఆశ్చర్యంగా చూసింది, తన కన్యాయం చేస్తు న్న దైన్యం మిళితమైన చూపుల్తో.

"ఇన్నాళ్లూ రహస్యంగా ఉంచటం తప్పే. కానీ, నేనెటువంటి చెడ్డపనీ చేయలేదు కనుక చెప్పవలసిన అవసరం లేదనుకున్నాను."

"అసలు విషయం మరుగుపరుస్తున్నారు."

"లేదు, రాధా! ఇక ఏ విషయమూ దాచుకో దలుచుకోలేదు. నేను కాలేజి చదివే రోజుల్లోనే రేవతి అనే అమ్మాయి.... అరె! అదేమిటి వెడుతున్నావు? నిన్ను పిలిచింది ఈ విషయం చెప్పాలనే. చదువుకున్నదానివి. పెద్ద హృదయంతో అర్థం చేసుకో. తర్వాత నీ యిష్టం........ చక్కగా, నాజూగ్గా ఉండేది. నిజానికి ఆవిడని చూసి భ్రమపడ్డాననే చెప్పాలి. ఎలాగైనా పరిచయం చేసుకోవాలనీ, అది వృద్ధి చేసుకోవాలనీ తాపత్రయ పడేవాడిని. అంత సౌందర్యవతికి ముఖంలో తిలకం తప్ప ఇంకో ఆభరణం ఉండేది కాదు. అలాటి రేవతితో ఇలాంటి వర్షం రోజునే పరిచయమైంది.

కాలేజీ కాగానే యింటికి వెడుతున్నాను. ఆకాశం మేఘావృతమై పోయింది. చాలాదూరం పోవాలని త్వరగా నడిచినా లాభం లేకపోయింది. వర్షం ముంచుకు వచ్చింది. అటువేపోక రిక్షా వెడుతుంటే పిలచాను. అదే సమయంలో ఇంకెవరో — ఆడగొంతుక ఆ రిక్షానే పిలిచింది. వెనక్కు తిరిగి చూశాను..... రేవతి!

'సారీ... ముందు మీరు పిలచారు. వెళ్లండి' అన్నది.

అటూ యిటూ చూశాను. కనుచూపు మేరలో మరే రిక్షా లేదు. 'నేనిక్కడే ఎక్కడో తలదాచుకుంటాను. మీరెళ్లం'డన్నాను. అడ్డు చెప్పబోయింది.

'ఫరవాలేదు. నేను మగాణ్ణి. ఎలాగైనా వెళ్లగలను' అన్నాను.

'థాంక్యూ వెరీమచ్' అంటూ రిక్షా ఎక్కింది. అలా మొదలైంది మా పరిచయం. తర్వాత కొన్ని రోజులకి మా యిండ్లవైపే ఉంటుందని తెలిసింది. అప్పుడప్పుడూ నోట్స్ తీసుకొనేది. మనసులోని అనురాగం అభిమానంగా మాత్రమే వ్యక్తపరిచేవాడిని.

"ఇక మిగత వివరాలుచెప్పి నిన్ను బాధ పెట్ట దలుచుకోలేదు. పరీక్షలైపోయిన దినం నేనే 'మీ కభ్యంతరం లేకపోతే ఏదైనా పిక్చర్‌కి వెడదాం. ఏమంటారు?' అని అడిగాను.

'తప్పకుండా' అంది.

ఇలాగైనా నా ప్రేమని తెలియపరచాలని ఉబలాటం.

'వెన్నెల హాయిగా ఉంది. ఇంటిదాకా నడవటానికి......'

'అలాగే పదండి' అంది.

ఉప్పొంగిపోయాను. కొంతదూరం నడిచిం తర్వాత, 'రేవతీ!' అన్నాను. ఏనాడూ పిలవ లేదలా.

'ఏం నారాయణ్?' అంది సంకోచంలేక.

'నీతో ఓ ముఖ్య విషయం చెప్పాలనుకొంటున్నాను...'

'సందేహ మెందుకు? చెప్పండి.....'

'నన్ను గురించి ఏమైనా అనుకో, రేవతీ! నిన్ను చూసిన క్షణంనుంచీ ప్రేమిస్తున్నాను.' అనకుండా అనేసి ఊపిరి పీల్చుకున్నాను. ఆవిడ మౌనంగా ఉంది.

'నా మాట తప్పుగా....'



ఆలోచన

చిత్రం- వి. శశి (తేకిసెట్టి పాలెం)

'లేదు, నారాయణ్! అందులో తప్పేం వుంది కనుక.... కానీ.....'

'ఏమిటి, రేవతీ! మీ అమ్మా, నాన్నా......'

'అబ్బే! అలాంటి వేమీ లేవు. అయినా నీవెంత పిచ్చివాడివి! పాలకూ, నీటికీ భేదం తెలియదు.'

నేను నవ్వాను. కానీ, సంతోషంగా ఉంది. రేవతివైపు చూశాను. నిశ్చలమైన ఆ నేత్రాల నుంచి అశ్రుధారలు.

'ఏడుస్తున్నావేం, రేవతీ?'

'కానీ.... నారాయణ్! ఈ పాణిని ఒకరు అప్పుడే గ్రహించేశారు.'

పొంగిపొరలే దుఃఖాన్ని ఆపుకోలేక పోతున్నది. 'రామా!' అనుకున్నాను.

అన్నాళ్లూ కనపడని మంగళసూత్రం వెన్నెల కాంతిలో ధగధగమంటున్నది.

'నన్ను క్షమించు, రేవతీ! క్షమించు' అని మాత్రం అనగలిగాను. ఇంతకంటే ఆ సమయంలో ఏమనగలను చెప్పు?"

రాధ భయంకరంగా చూస్తున్నది. "అయితే వివాహితతోనే సాగిస్తున్నారా ఈ వ్యవహారం?" నమ్మేటపోటు.

"మళ్లీ అదేమాట.... ఈ రేవతి, ఆ రేవతి వేరు, రాధా! ఆ కథ ఇంకా ముగియలేదు. విను.

ఉద్యోగం లేదు. ఇంట్లోనే ఉంటున్నాను. అక్కయ్యని కాన్పుకి ఆసుపత్రిలో చేర్చాం. పని లేదు గదా. కావుస్తే కాఫీ, పథ్యం తీసుకువెళ్ళాడిని.

ఒకరోజు పక్కబెడ్‌లో పేషెంట్‌ని నలుగురైదుగురు చుట్టుముట్టి ఉన్నారు. ఏమిటది అని అడిగాను అక్కయ్య 'ఎవరో పాపం! చాలా సీరియస్సైన కాన్పుట' అంది.

ఫ్లాస్కు తీసుకొస్తుంటే ఎవరో 'హలో!' అంటూ పలకరించారు. తిరిగి చూస్తే డాక్టర్ శేఖర్. బాగా తెలిసినవాడు. అప్పయ్య క్లాస్‌మేట్.

'హలో, శేఖర్! ఎప్పుడు వచ్చావిక్కడికి?' అన్నాను.

'మొన్ననే! మరి ఇక్కడెవరైనా ఉన్నారా మీ వాళ్ళు?' అని అడిగాడు.

'అవును. మా అక్కయ్య.....'

'అలాగా! వెరీగుడ్! ఉండు, యిప్పుడే వస్తాను'

# రాధా రేవతీయం

అంటూ వెళ్ళాడు.

ఆవిడెవరో తటాలున లేచి కూచుని 'నాబిడ్డ! ఏదీ?' అని అడుగుతున్నది. ఎవరో నర్సులు పడుకోబెట్టారు. తెలిసిన గొంతులా ఉందే అంటూ అటువేపు చూశాను.... రేవతి!

దంతంలాంటి తెల్లటి రేవతి మరీ తెల్లబడింది. ముఖమంతా అక్కడక్కడా నల్లటి మచ్చలు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. ఆవిడ నన్ను చూడలేదు. ఇంతలో డాక్టర్ వచ్చి లాక్కు వెళ్ళాడు.

'ఏమిటి, శేఖర్, జబ్బు' అని అడిగాను.

'పిల్లవాడు పుట్టిపోయాడు.'

'మరేమిటి ముఖం నిండా మచ్చలు?'

'పాపం ఆవిడ భర్త సామాన్యుడిలా లేడు. ఇలాటి సంతానంతోపాటు ఏదో జబ్బుల్నికూడా ప్రసాదించాడు. అయినా ఆవిడా బతికే ఆశ లేదులే! మహా ఉంటే రెండు రోజులు.'

ఇక కూచోలేకపోయాను. రెండు రోజుల తర్వాత అదే బెడ్‌లో యింకెవరో రోగినిచూశాను.

ఇదీ రేవతి కథ. ఇందులో నేనుచేసిన తప్పల్లా ఒకటే. అదీ తెలియక చేశాను. కానీ, ఆ మాట తలుచుకున్నప్పుడల్లా చాలా బాధగా ఉంటుంది." ఆపాను. రాధ మోకాళ్లమీద తల పెట్టుకుని శూన్యంలోకి చూస్తున్నది. సమస్య తీరినట్లేనని కునుకుతీశాను.

శనివారమైనా లీవు పెట్టాడు భక్తవత్సలం. ఎందుకో అర్థం కాలేదు. మధ్యాహ్నం యింటికి వెడుతూనే "రాధా! సినిమాకి బయల్దేరు" అన్నాను.

ఇంకా పూర్తిగా సర్దుకోలేదేమో ముభావంగానే తయారయింది. ఇంతలో ఎవరో తలుపు తట్టారు....భక్తవత్సలం, రాజారాం.

"రండి, లోపలికి" అంటూ ఆహ్వానించాను.

"రేయ్!" అని గట్టిగా అన్నాడు వత్సలం, రాజారాంవంక చూస్తూ. వాడు గుటకలు మింగుతున్నాడు.

"శ్రీమన్నారాయణా! ఆపద్బాంధవా! రక్షించు, నన్ను క్షమించు" అంటున్నాడు ఏడుపు ముఖం పెట్టి.

"ఏమయింది?" అన్నాను.

"నేను చెప్పలేను" అన్నాడు రాజారాం.

"సరే, నేనే చెబుతాను. చూడవోయ్! వీడికి ఒక దురభ్యాసం ఉంది. ఎవరైనా స్నేహితుడు నాలుగు రోజులు కనపడకపోతే తన కవిత్వమంతా వెలగబెట్టి ఉత్తరం వ్రాస్తాడు. కొన్నిరోజుల క్రితం నీలానే నాకూ వ్రాశాడు. కానీ అప్పుడు 'నీ రాజా' అని వ్రాసినందువల్ల త్వరగా కనుక్కోగలిగాను." ఆగి, మళ్లీ అన్నాడు: "పోయినజన్మలో చచ్చింతర్వాత, ఈ జన్మలో రేవతి నక్షత్రంలో ఉద్భవించాడట. అందుకోసం అదే పెన్‌నేమ్‌గా నానా చెత్తా వ్రాస్తూంటాడు. నీకు బోధపడిందనుకుంటాను" అన్నాడు.

"బుద్ధి గడ్డితిని చేశానీ పని. మరి నీవేమో నెల్రోజులైనా కనపడక పోతివి. ఆ దుఃఖంలో ఉత్తరం వ్రాసి, ఎవ రేమనుకుంటారులే అనుకుని, 'రేవతి' అని సంతకం చేశాను. ఇంకోసారిలా చెయ్యను. ఒట్టు" అన్నాడు రాజారాం.

ఒళ్లు మండిపోయి "సరేలే! ఆలోచించావు" అన్నాను.

"అందుకే ఈరోజు సెలవు పెట్టి వీడికోసం గాలించి, పట్టుకొచ్చాను."

"థాంక్స్, వత్సలం! నీ మేలు జన్మజన్మాలకి మరిచిపోలేను" అన్నాను.


"వెళ్లొస్తాం" అని లేచాడు.

"వీల్లేదు. కాఫీ తాగి మరీ వెళ్ళ"మంటూ వంటింట్లోకి వెళ్లాను.

హతోస్మి!!

అప్పుడే నాలుగు కాఫీలు రెడీ!!! ★


JOLLY RADIO



MODEL No.: JMSE 69

6 వాల్వులు 9 బాండుల పియానో రేడియో

రు. 405 - ఎక్సైజుడ్యూటీతో

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్

ఆంధ్రా ఎలక్ట్రికల్ హౌస్

పార్కురోడ్ : విజయవాడ—1.

NAVIN

ఆశ్చర్యకరమైన వార్త

ధరలో సగం తగ్గింపు



రు. 40/-ల విలువ గల మెషిన్ రు. 20/- లకే. కొత్తగా కనిపెట్టబడింది. జర్మన్ మోడల్ ప్రొజెక్టర్. కదులుతూ, నాట్యం చేస్తూండే రంగు బొమ్మలను సైజు (4'—3') ఇంట్లోనే చూడండి. పెద్ద సినిమాలలో ఉపయోగించే 35 ఎం.ఎం. ఫిలింతో టార్చితోగాని, ఎలెక్ట్రిసిటీతోగాని, తేలికగా నడుపవచ్చును. 60 అ.ల ఫిలిము, బొమ్మలతోకూడిన ఇన్‌స్ట్రక్షన్లు ఉచితము. ధర: డీలక్స్ క్వాలిటీ మెషిన్ రు. 20/- పోస్టేజి, ప్యాకింగ్ రు. 4 50 స్క్రీన్ రు. 3 - అదనపు ఫిలిం గజం 1కి 25 న. పై. ఆర్డరుతో రు. 5 —లు అడ్వాన్సు పంపండి.

Evergreen Traders, (H. 104)
Krishnatola, Aligah City.

టవర్ బ్రాండ్ బేకర్స్ "ఈస్ట్"

ఆరోగ్యకరముగాను, చౌకగాను, తొందరగాను రొట్టెలు తయారు చేయుటకు మిక్కిలి ఉపయోగమైనది.

D.C.L. కంపెనీ, లండన్‌వారి సహకారముతో, ఇండియన్ ఈస్ట్ కంపెనీ, లిమిటెడ్, కలకత్తా. వారిచే తయారుచేయబడు చున్నది.

స్టాకిస్ట్స్ :

బాదం కృష్ణమూర్తి & సన్స్.

మెయిన్‌రోడ్డు, కాకినాడ.